## బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాడుతాం

**- లబ్ధిదారులకు అండగా టీడీపీ ప్రభుత్వం ; పాలకుర్తి తిక్కారెడ్డి**



**కౌతాళం, జూలై18, ప్రభాతవార్త ;** బాధితులకు న్యాయం జరిగేవరకు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్ననరు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఎరిగేరి గ్రామంలో లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. గత 2006 సంవత్సరంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్వేనంబర్ 253లో గల స్థలంలో 284 లబ్ధిదారులకు ప్రభుత్వ స్థలంలో పట్టాదారులుగా గుర్తించారు. కానీ వైసీపీ సంబంధించిన పలువురు 9.69 ఎకరాలు కబ్జాకు తెరలేపారు. గతంలో లబ్ధిదారులకు ఎవరి స్థలం ఎక్కడ ఉందో చూపించలేకపోయారని, ఎరిగేరి గ్రామస్తులు తిక్కారెడ్డి ఎదుట వాపోయారు. అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందేవరకు తమ పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఇప్పుడు వైసీపీ అధికారంలో ఉండి అర్హులైన పట్టాదారుల్ని స్థలాలను కబ్జా చేసి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. లబ్ధిదారులకు పట్టాలు వచ్చేంతవరకు తాను పోరాటం చేస్తానని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి అర్హులైన వారికి పట్టాదారులుగా ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఇక్కడే కూర్చొని నిరసన తెలియజేస్తామనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసపప , రైతుసంఘం ఉపాధ్యక్షులు వెంకటపతిరాజు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, రమేష్‌గౌడ్, వెంకన్నగౌడ్, కురుగోడు, అబ్దుల్‌రహిమాన్, రాజానంద్, రాజబాబు, వీరేష్, కురుగోడు, లక్కే గోవింద్, శ్రీరాములు, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు తగ్గట్టుగా.. నంద్యాల పట్టణం..!

**జిల్లాకు తగ్గట్టుగా నంద్యాల పట్టణాన్ని అందంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రైతుబజార్ ప్రాంతంలోని తూర్పు భాగంలో నూతనంగా రూ.31.80 లక్షలతో పార్కును ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, నాగిని రవిసింగారెడ్డి దంపతులు కలిసి ప్రారంభించారు.**

**నంద్యాల క్రైం, జూలై 18, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఎపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, బెస్తసంఘం డైరెక్టరు, మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, కౌన్సిలర్లుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకణంగా తీర్చిదిద్దాలనే వివిధ చోట్ల పార్కులను ఏర్పాటు చేపట్టామన్నారు. రైతుబజారు తూర్పు విభాగంలో చెత్త చేదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండేవి అన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వంలో పట్టణాన్ని మరింత శోభాయానంగా కల్పించేందుకు ఓపెన్ ప్లేసులను గుర్తించి వాటికి ప్రహారిగోడ, పార్కును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈపార్కు నిర్వాహణ బాధ్యతలు స్థానికులచే అసోసియేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పార్కులను అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.



## జగనన్న తోడు ద్వారా.. ఆర్థిక చేయూత..!

**జిల్లాలోని 20,516 మందికి లబ్ధి - రూ.57.01 లక్షలు జమ : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, జూలై 18, ప్రభాతవార్త :** కర్నూలు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు డా.జె.సుధాకర్, బీసి కార్పొరేషన్ డైరెక్టర్ సాయినాథ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం ద్వారా 7వ విడతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 13,476 మంది లబ్ధిదారులకు రూ.37.45లక్షలు, పట్టణ ప్రాంతంలో 7,040 మంది లబ్ధిదారులకు రూ.19.56లక్షలు మొత్తంగా 20,516 మంది లబ్ధిదారులు జగనన్న తోడు ద్వారా లబ్ధి పొంది సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ రూపంలో రూ.57.01 లక్షల రూపాయలు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. చిరు వ్యాపారులు వడ్డీల ఊబిలో చిక్కుకోకుండా వడ్డీ భారం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తూ వారికి అన్ని విధాలా తోడుగా నిలబడేందుకు జగనన్న తోడు పథకాన్ని రాష్ట్ర లబ్ధిదారులకు చేయూతను ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్ డిఆర్డిఏ ఇంచార్జి పిడి మరియు మెప్మా పిడి నాగశివలీల, ఏపిడి శ్రీధర్ రావు, ఎల్డిఎం రామచంద్ర రావు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**చిరు వ్యాపారులకు జగనన్న తోడు ద్వారా ఆర్థిక చేయూత ఇవ్వాలనే సద్దుదేశంతో ర్రాష ప్రభుత్వం జగనన్న తోడు పథకం 7వ విడతలో జిల్లాలోని 20,516 మంది లబ్ధిదారులకు రూ.57.01 లక్షల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం జగనన్న తోడు పథకం ఏడవ విడతలో భాగంగా చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారికి కొత్తగా బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాన్ని అందించడంతో పాటు, వడ్డీ రీఇంబర్స్మెంట్ ను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ర్రాష ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాలో.. జమ చేశారు.**

## మైనర్ బాలికపై.. అత్యాచారం

**- ఆ పై చంపుతానని బెదిరింపు**

**జూపాడుబంగ్లా, జూలై 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన సేపాయి హర కుమార్ గౌడ్ ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న మైనర్ బాలికకు మా అమ్మ పూలు ఇస్తాదంట.. మా ఇంటికి వెళ్లి తెచ్చు కోపో.. అని చెప్పడంతో ఆ బాలిక వెంటనే హర గౌడ్ ఇంటికి వెళ్లింది. బాలిక వెంట వస్తున్న హరగౌడ్ ఇంట్లోకి వెళ్లగానే తలుపు మూసి వేశాడు. తరువాత అత్యాచారం చేశాడని బాలిక తల్లిదండ్రులకు చెప్పింది. ఎవరికైన చెబితే చంపేస్తానని బెదిరించడంతో బాలిక కొన్ని రోజుల పాటు విషయం దాచి పెట్టింది. ఇటీవల బాలికకు నిరంతరం రక్తస్రావం కావడంతో నందికొట్కూరులోని ఆస్పత్రిలో చికిత్స చేయించినా ఫలితం లేదు. దీంతో తండ్రి కూతురుని ప్రశ్నించడంతో జరిగిన విషయం చెప్పింది. తన కూతురుపై అత్యాచారం చేశారని పోలీసులకు ఈ నెల 16 వతేదిన ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే ఇంత వరకు ఎస్ఐ కేసు నమోదు చేయకుండా తమనే బెదిరింపులకు గురిచేస్తున్నాడని బాదితురాలు తండ్రి శంకర్‌గౌడు మంగళవారం విలేకర్లతో వాపోయాడు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడు పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం. తమకు పోలీసులు న్యాయం చేస్తారో లేదోనని బాదితురాలు తండ్రి అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఎస్ఐ వెంకట సుబ్బయ్యను వివరణ కోరగా విచారిస్తున్నామని సమాధానం ఇచ్చారు.



## తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళలకు పెద్దపీట - మాజీ మంత్రి



**చాగలమర్రి, జూలై18, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు పెద్దపీట దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం నగళ్లపాడు గ్రామంలో మహిళలకు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అమలుపరిచే సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో మహిళలకు చేయూతనిస్తుందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో కూడా మహిళలకు ఎంతో పెద్దపీట వేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ పథకం ద్వారా నెలకు రూ.1500లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నాకూడా వారందరికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణలేదన్నారు. రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి పేదప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాలతోపాటు ఆళ్లగడ్డ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు తగ్గించడంతోపాటు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా, మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీసెల్ స్పోక్ పర్సన్ తల్ల నాగరాజు యాదవ్, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్య క్షురాలు ప్రజ్ఞారెడ్డి, రా ష్ట్ర టీఎన్ టీయుసీ కార్యవర్గ సభ్యులు గుత్తి నరసింహులు, పెద్ద దస్తగిరి, మౌలాలి, పెద్ద రామయ్య, చిన్న రామయ్య, పొక్లెయిన్ దస్తగిరి, దూదేకుల బాబు, బంగారు పని అబ్దుల్లా, బాబయ్య, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మిరెడ్డి, నాగేంద్ర యాదవ్, శేఖర్‌రెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, రామతీర్థం, సుబ్రహ్మణ్యం, అంజి, ఓబన్న, వెంకటసుబ్బయ్య, కొలిమి షరీఫ్, కొలిమి ఉసేన్‌వలి, అనిఫ్, బషీర్, హాజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణ పటిష్టం

**- పోలీసుల తీరు మార్చుకోకపోతే మూల్యం - నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ హెచ్చరిక**



**నంద్యాల క్రైం, జూలై 18, ప్రభాతవార్త:** అసాంఘీక కార్యకలాపాలైన పిడిఎఫ్ రైస్, అక్రమ రవాణా, గంజాయి, మట్కా, గుట్కాలపై నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు సబ్‌డివిజన్‌లోని సిఐలకు స్టేషన్ల వారిగా అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తు అంశాలు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. కేసులను నమోదు చేసి కోర్టుకు పంపి బాధ్యత తీరిపోతుందనుకుంటే పొరపాటేనని పూర్తిస్థాయిలో అధారాలు చూపి తగిన న్యాయం చేసినప్పుడు మన బాధ్యత ముగుస్తుందన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై గట్టిచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తూర్పుప్రాంతాల నుంచి గంజాయి రవాణా కాకుండా నిఘాను బలోపేతం చేయాలని సూచించారు. అధికారులు ఎప్పుడుకప్పుడు మారుతున్న చట్టాల గురించి కోర్టు కేసులను తెలుసుకొని విధులను సక్రమైన మార్గంలో నిర్వహించాలని సిబ్బందికి సరైనమార్గదర్శకులుగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా, ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు పదార్థాలు మొదలగు వాటిపై ప్రత్యే ్యక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంక్షరణ కార్యదర్శి క్షేత్రసా ్థయిలో ప్రతి మంగళవారం స్టేషన్ హౌస్ అఫీసర్ సమావేశం నిర్వహించి దిశ నిర్దే ్ధశం చేసి విధులు నిర్వహించేలా చూడాలన్నారు. గ్రామవార్డు సంరక్షణ కార్యదర్శికి అవగాహన కల్పించాలన్నారు. రాత్రి సమయాల్లో హైవేపై వాహనాలు తనిఖీలు నిర్వహించాలన్నారు. రహదారులపై రోడ్డు సేఫ్టీ మొబైల్ సిబ్బంది పర్యవేక్షణచేయాలని సూచించారు. తరుచు దొంగతనాలు జరిగేప్రాంతాల్లో బిట్ సిస్టంను బలోపేతం చేయాలన్నారు. పెట్రోలింగ్ నిరంతరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళల ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. మిస్సింగ్ కేసులపై సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో ఎస్‌బి డిఎస్పీ జేవి సంతోష్, డిస్ట్రిక్ క్రైం బ్యూరో సిఐ జయరాములు, ఎస్ఐలు సూర్యమౌలి, హరినాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై18, ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారం నాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అబిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామి పూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈపూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.

## కేడీసీసీ బ్యాంక్ చైర్పర్సన్‌గా.. ఎస్‌వి విజయ మనోహరి

**: ఎస్ వి వర్గంలో వెల్లి విరిసిన ఆనందం**




**కర్నూలు, జూలై 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్‌గా ఎస్వీ మోహన్ రెడ్డి సతీమణి విజయ మనోహరిని నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి వైసీపీ పార్టీలో కీలకంగా ఉన్నాడని, పార్టీ గుర్తింపు ఆయనకు పుష్కలంగా ఉందని ఈ సంఘటనతో మరోమారు స్పష్టమైంది. కేడీసీసీ బ్యాంక్ చైర్పర్సన్‌గా అవకాశం ఇవ్వాలని పలువురు ప్రయత్నాలు చేసినప్పటికీ ఎస్‌వి వర్గానికి ఆ పదవి దక్కడంపై ఎస్వీ వర్గీయులతో పాటు వైసీపీ శ్రేణుల్లో ఆనందం నెలకొంది. ఎస్వీ విజయ మనోహరి పార్టీలో మహిళ విభాగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా కర్నూలు నియోజకవర్గంలో వైసిపి పార్టీతో పాటు ప్రజల్లో కూడా ఆమెకు ఆదరణ ఉంది. ప్రస్తుతం ఆమెకు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి ఇవ్వడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే.. 'గడపగడపకు మన ప్రభుత్వం'..

**- ఇంటి చెంతకే ప్రభుత్వం దిగి వచ్చి సంక్షేమంపై ఆరా..**
**- ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..**

**కందుకూరు(కోసిగి), జూలై 18, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఇంటి చెంతకే ప్రభుత్వం దిగి వచ్చిందని మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల ్ఏ బాలనాగిరెడ్డి, కాచాపురం సర్పంచ్ జయమ్మ, కోసిగి జెడ్‌పిటిసి పవిత్రపాటిల్, ఎంపీపీ లవకుశ ఈరన్న, బెట్టన్నగౌడ్‌లతో కలసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హనుమంతమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇంటి వరకు చేరుతున్నాయా లేదా అని ఆరా తీసి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.. గ్రామంలో ఇంకెవరికైనా సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు వారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు.. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఉన్నామన్నారు.. అనంతరం ప్రతి ఇంటికి అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో మఠం బ్రదర్స్, మాజీ ఎంపీపీ నాడిగేని భీమక్క, మాజీ జెడ్‌పిటిసీ దళవాయి మంగమ్మ, నాడిగేని నాగరాజు, చూడి బసిరెడ్డి, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుల్లినరసింహులు, మల్లికార్జునగౌడ్, దొడ్డి నరసన్న, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..



## శాప్ చైర్మన్ ఆధ్వర్యంలో.. కలెక్టర్‌ను కలిసిన మండల నాయకులు

**కొత్తపల్లి, జూలై 18, ప్రభాతవార్త:** మండల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి జడ్పీటిసి సోముల సుధాకర్‌రెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కలిసి వినతి పత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అంశాలు మండలంలో గువ్వలకుంట్ల పేద రైతులకు వీలైనంత త్వరగా అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను ఆన్‌లైన్ చేయించాలని ఆ రైతులందరికి ప్రభుత్వం సహాయం చేసి సంక్షేమ పథకాలు అందేలా చేయాలని, పాలెం చెరువు చదరం పెంట గూడెంలకు రోడ్డు చెడిపోయిందని, గతంలో మంజూరు అయిన రోడ్డును వేయాలని, సస్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని, అలాగే ఈ ప్రాంతంలో గల వి.ఆర్.ఎస్.సి. కెనాల్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయిన మరమ్మత్తులు చేసి రైతులు తమ పొలాలకు వెళ్ళుటకు చాల ఇబ్బంది కరంగా ఉందని చిన్న నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారించి మెరుగు పరచాలని కోరారు. ఫారెస్టు భూములకు తమ పొలాలు ఆనుకొని ఉండడంతో అది ప్రభుత్వ భూమి లని ఒక సమస్య ఉందని దీనిపై ఇరువురు అధికారులు చర్చించి పరిష్కారించాలన్నారు. కపిలేశ్వరం గ్రామంలోని రైతులందరు దాదాపుగా 70 ఎకరాలు (570,477 సర్వేలో) అక్కడి రైతులందరు సాగు చేసుకుంటున్నారని, సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. అలాగే మండలంలో హౌస్‌సైట్స్ అనేది ఇబ్బంది కరంగా ఉందని, దీంతో దూర ప్రాంతంలో పట్టాలు ఇవ్వడంతో వాటిని తిరిగి వాపస్ ఇవ్వడం జరిగిందన్నారు. ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాలను కుడాలో లేని గ్రామాలుగా గురితంచారనిహౌసింగ్ అనేదది ఇప్పటి వరకు మంజూరు కాలేదన్నారు. మండలంలోని మారుమూలన ఉన్నటు వంటి గిరిజనులు నివసించే జానాల గూడెంలో పాఠశాలలకు ఉపాధ్యాయుడు నియమించడంలో ప్రతిసారి కూడా సమస్యలు ఎదుర్కొంటు అక్కడి పిల్లలకు విద్యను అంధించడానికి ఎవరు కూడా అందుబాటులో ఉండక చెంచులందరు విద్యకు దూరమవుతున్నారని, మండలంలో నెలకొన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి యుగంధర్‌రెడ్డి, వైకాపా నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళీ, తువ్వా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు రంగు పడుతుంది..!

**: నిలచిపోయిన ఆత్మకూరు ఆర్‌టిసి అభివృద్ధి పనులు**
**: బిల్లులు రాకపోవడంతో చేతులెత్తిసిన కాంట్రక్టారులు**
**: చినుకు పడితే బస్టాండ్ అంతా బురదమయమే**
**: ప్రయాణికులకు కలగానే మిగిలిన సీసీ నిర్మాణం**



**ఆత్మకూరు, జూలై18, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రవణాశాఖగా ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ నిధుల చేత ప్రయాణికులకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ఆర్‌టిసి అధికార యంత్రాంగం అభివృద్ధి పనులు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు బస్టాండ్ అభివృద్ధి కోసం గత సంవత్సరం క్రితం రూ.1కోటి నిధులను కేటాయించింది. ఈ నిధుల చేత ప్రయాణికులకు బస్టాండ్ ఆవరణం ప్రతి సంవత్సరం వర్షా కాలంలో ప్రయాణికులకు మోకళ లోతు వర్షపు నీటిలో ప్రయాణం కొనసాగించేవారు. ప్రయాణికుల సౌకార్యర్థాలను దృష్టిలో ఉంచుకోని ప్రభుత్వం నిధులను కేటాయించింది. ఈ నిధుల చేత ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణం అంతా సీసీ నిర్మాణంతో రోడ్డు పనులు చేపట్టాల్సి ఉంది. తాత్కాలికంగా బాగ ఉన్న రోడ్డుపై ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో అప్పుడుకాదు ఇప్పుడు పనులు చేపట్టే విదంగా ఎర్రమొర్సు మట్టిని తొలడంతో ఆర్‌టిసి ప్రయాణం కొనసాగించే ప్రయాణికులకు ఎర్రరంగు పడుతుందని విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. గత వారం రోజుల నుంచి ఎడతెరపి లేని చిన్నపాటి వర్షానికి ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ అంతా బురదమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బురదలో వయసు మళ్లిన వృద్దులు ఆర్‌టిసి బస్టాండ్‌లో అడుగు పెట్టాలంటే బురదలో కాళ్లు జారి ప్రమాదం జరిగే విదంగా ఉండడంతో ప్రయాణికులు రోడ్డు బయట నుంచే బస్సు ఎక్కి ఆర్‌టిసి బస్సులో ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టరుల బిల్లులు రాకపోవడంతో పనులు పెండింగ్‌లోఉండడంతోనే ఈ ఆర్‌టిసి అభివృద్ధి పనులు నత్తనడకన కొనసాగుతన్నాయి. ప్రస్తుతం ఆర్‌టిసి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇది వరకే కొంత అభివృద్ధి పనులు చేపట్టిన్నప్పటికి వర్షాకాలంలో ప్రయాణికులకు ముందస్తుగానే మౌళిక సదుపాయాల కలి ్పంచడంలో ఆర్‌టిసి అధికారులు చేసిన నిర్లక్ష్యానికి ప్రయాణికులకు ఏదైన జరగరాని ప్రమాదం జరిగితే తగిన మూల ్యం ప్రయాణికులకు చెల్లించుకోక తప్పదని పలువురు ప్రజా సంఘాల నాయకులు వాపోతున్నారు.

**ఈ విషయంపై ఆత్మకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ మహేంద్రను ప్రభాతవార్త వివరణ కోరగా..** కోటి రూపాయాలతో చేపట్టిన ఆత్మకూరు ఆర్‌టిసి అభివృద్ధి పనులు నేటి వరకు రూ.60లక్షల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరో రూ.40లక్షలతో ప్లాట్ పామ్ ముందర ఆర్‌టిసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సీసీ రోడ్డు పనులు చేపట్ట బోతున్నామని వివరివంచారు. సిమెంట్, కంకర, ఇసుక పనులు ప్రారంభించేందుక అందుబాటులో ఉంచామన్నారు. చిన్నపాటి వర్షాలతో పనులకు ఆటంకం కలుగుతుందనే విషయంతో పనులన కాస్తా వర్షాలు తగుముఖం పట్టిన వెంటనే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ముందుంటామన్నారు.

